


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 3 మే 2025 పేజీలు 8


# 600 చదరపు అడుగులకు మించొద్దు

- ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో 500 ఇండ్లు.
- ఈనెల 5 నుంచి 20 వతేదీ వరకు 28 మండలాల్లో భూభారతి
- నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఇందిరమ్మ ఇండ్ల పథకం లో భాగంగా నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇండ్లకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. లబ్దిదారుల ఎంపిక ఎంతవరకు పూర్తయితే అంతవరకు ఏరోజుకారోజు ఇన్‌ఛార్జి మంత్రుల నుంచి లబ్దిదారుల జాబితాకు ఆమోదం తీసుకోవాలని అలాగే ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో కనీసం 500 ఇండ్లను కేటాయించి లబ్దిదారులను ఎంపిక చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం నాడు చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణ రావుతో కలిసి భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, నీట్ పరీక్ష ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్‌లు, ఎస్.పి లతో మంత్రిగారు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇంటి నిర్మాణం 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగేలా కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనర్హులని తేలితే ఇండ్ల నిర్మాణం మధ్యలో ఉన్నాకూడా రద్దు చేస్తామన్నారు. లిస్ట్-1, లిస్ట్-2 , లిస్ట్-3 లతో సంబంధం లేకుండా నిరుపేదలను ఎంపిక చేయాలన్నారు. 5 నుంచి 20వ తేదీవరకు 28 మండలాలలో రెవిన్యూ సదస్సులు గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈనెల 5వ తేదీ నుంచి 20వ తేదీవరకు జిల్లాకొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. పైలట్ మండలాల్లో వచ్చిన దరఖాస్తులను ఈనెల 31వ తేదీవరకు పరిష్కరించాలని, పరిష్కారం కాని వాటికి ఎందుకు పరిష్కరించడం లేదనే విషయాన్ని లిఖిత పూర్వకంగా తెలియజేస్తూ దరఖాస్తును తిరస్కరించాలని కలెక్టర్లకు సూచించారు. 605 మండలాలకు గాను ఇప్పటి వరకు 590 మండలాల్లో అవగాహనా సదస్సులను నిర్వహించడం జరిగిందని ఇందులో 85,527 మంది పౌరులు, 1,62, 577 మంది రైతులు పాల్గొన్నారని తెలిపారు. ప్రభుత్వ భూముల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని, అసైన్డ్ ల్యాండ్‌లకు సంబంధించి పొజిషన్ మీద ఉండి పట్టా లేనివారు, పట్టాఉండి పొజిషన్ మీద లేనివారి వివరాలను సేకరించాలని సూచించారు. నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈనెల 4వ తేదీన జరగనున్న నీట్ పరీక్షకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ ఏడాది రాష్ట్రం నుండి 72,572 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతున్నారని ఇందుకోసం 24 జిల్లాల్లో 190 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరుతోపాటు ఓ ఆర్ ఎస్ ప్యాకట్లు, మెడికల్ కిట్ లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన సూచనలను ముందుగానే ప్రింట్ %�d% ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని సూచించారు. ఈ సమావేశం లో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, సి.సి. ఎల్. ఎ డైరెక్టర్ మకరంద్, హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి, వి. పి. గౌతమ్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ క్రిష్టినా, లా%�d% ఆర్డర్ డిఐజి మహేష్ భగవత్ తదితరులు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ భూభారతి అవగాహన సదస్సుల ద్వారా మద్దూరు మండలంలో మొత్తం 1341 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వాటిలో 72 రెక్టిఫికేషన్ కేటగిరి, 140 సక్సేషన్ కేటగిరి, 123 అసైన్డ్, పిఓబి కేటగిరి, 113 సాదా బైనామా కేటగిరీల కింద దరఖాస్తులు వచ్చినట్లు ఆమె తెలిపారు. ఏప్రిల్ 17 నుంచి 30 వరకు రెండు బృందాలు గా రెవెన్యూ అధికారులు ప్రతి రోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు గ్రామాల్లో సదస్సులు ఏర్పాటు చేసి రైతుల నుంచి భూ సమస్యల దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు. ఆయా గ్రామాల సదస్సులకు రెవెన్యూ అదనపు కలెక్టర్ తో పాటు తాను వెళ్ళి కొత్త చట్టం గురించి ఆయా గ్రామాల రైతులకు వివరించడం జరిగిందని, సదస్సులలో వచ్చిన దరఖాస్తుల ను ఆన్ లైన్ లో నమోదు చేసి కొత్త చట్టం ద్వారా తహసిల్దార్, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్ స్థాయిలో పరిష్కరించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం అధికారుల బృందం భూ సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయికి వెళ్తున్నారని, తాను స్వయంగా పర్యవేక్షిస్తున్నానని, రైతుల భూ సమస్యలన్నింటికి కొత్త చట్టం ద్వారా పరిష్కారం చూపుతామని తెలిపారు. ఒక్క దమ్ ఘన్ పూర్ గ్రామంలో మాత్రం గతంలో ఇచ్చిన అసైన్డ్ భూములలో కొంత మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చారని, మరి కొంతమందికి పట్టాలున్నా స్థలాలు లేవనే

మిగతా 2లో

## కొత్తగా ఏర్పాటు చేసే లేఔట్లలో ఎలాంటి సమస్యలు లేకుండా నిబంధనలు పాటిస్తేనే

# కమిటీ ద్వారా అనుమతులు జారీ చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** కొత్తగా ఏర్పాటు చేసే లే అవుట్ లలో ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని నిబంధనలు పాటిస్తేనే కమిటీ ద్వారా ఆమోదం పొందుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన లే అవుట్ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో వివిధ మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా ఏర్పాటు చేసిన లే అవుట్ లను దస్తావేజులు, గూగుల్ ఎర్త్ మ్యాపింగ్ ద్వారా పరిశీలించి అన్ని అర్హతలు ఉన్న లే అవుట్ లను ఆమోదించారు. ఇరిగేషన్ కెనాల్, ముంపు, నాలా సమస్యలు లేకుండా నిబంధనల ప్రకారం రోడ్లు, ఖాళీ స్థలం, పార్కింగ్ ఉన్న లే అవుట్ లను మాత్రమే కమిటీ ద్వారా ఆమోదించడం జరుగుతుందన్నారు. రోడ్లు, 10 శాతం ఖాళీ స్థలం ప్రభుత్వం పేరున రిజిస్టర్ చేయాల్సి ఉంటుందని, అదేవిధంగా రోడ్లు, డ్రైన్, విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఒక్కో లే అవుట్ ను గూగుల్ మ్యాప్ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించి ఇరిగేషన్, మున్సిపల్ అధికారి, రోడ్లు భవనాల ఇంజనీరు, టౌన్ ప్లానింగ్ అధికారుల అభిప్రాయం, అభ్యంతరాలు తెలుసుకొని కమిటి ఆమోదించడం లేదా తిరస్కరించడం జరిగింది. ఈ రోజు కమిటీ ముందు మొత్తం ( 6) లే అవుట్ లు పరిశీలనకు రాగా ఇందులో నిబంధనల ప్రకారం అన్ని సరిగ్గా ఉన్న (4) లే అవుట్ లు ఆమోదించడం జరిగింది. మిగిలిన (2) పెండింగ్ లో పెట్టినట్టు కలెక్టర్ తెలిపారు. నిబంధనలు పూర్తి చేయగానే పెండింగ్ లో ఉన్న వాటిని సైతం కమిటీ ద్వారా ఆమోదించనున్నట్లు తెలిపారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఇరిగేషన్ ఇంజనీర్లు, డి. ఈ ఆర్ అండ్ బి, మున్సిపల్ కమిషనర్లు, టి. పి. ఓ లు, లే అవుట్ యజమానులు, ప్లానర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలి

- మిల్లర్లు లోడింగ్, అన్లోడింగ్ విషయంలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలి
- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలని, మిల్లర్లు లోడింగ్ అన్లోడింగ్ విషయంలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సూచించారు. శుక్రవారం, నాగర్ కర్నూల్ మండలంలోని నల్లవెల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్నీ జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం, తహసిల్దార్ తబిత రాణి లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సందర్శించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్ లను తనిఖీ చేసి, ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారా? రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని ప్రతిరోజూ పరిశీలిస్తున్నారా? సకాలంలో ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నారా? అలాగే కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం కుప్పల గురించి పలు వివరాలను కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో వారు స్పందిస్తూ.. ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను ఓపీఎంఎస్ లో నమోదు చేస్తున్నామని, కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని కూడా ప్రతిరోజూ పరిశీలించి, కావాల్సిన తేమ శాతానికి రాగానే కాంటా పూర్తిచేసి మిల్లులకు తరలిస్తున్నామని కేంద్ర నిర్వాహకులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ బాదావత్



మిగతా 2లో

సూర్య
www.suryaa.com
శనివారం
3 మే 2025

## 600 చదరపు అడుగులకు మించొద్దు

(మొదటి పేజీ తరువాయి)

సమస్యను కొంత మంది గ్రామస్తులు సదస్సులో దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యంగ్వార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఆర్డీవో రామచందర్ నాయక్, భూభారతి ప్రత్యేక అధికారి యాదగిరి, తహాసిల్దారులు జయ రాములు, అనిల్ కుమార్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

సంతోష్, మాట్లాడుతూ,%``%.. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తైన వెంటనే ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయాలని, తద్వారా సకాలంలో రైతులకు డబ్బులు అందుతాయని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కువ రోజుల వరకు కేంద్రంలోని పెట్టుకోకుండా తేమ శాతం రాగానే కాంటా పూర్తిచేసి, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు. నిత్యం అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, పౌరసరఫరాల శాఖ అధికారులు రోజు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, పరిశీలించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని కేంద్ర నిర్వాహకులను హెచ్చరించారు. తాలు లేకుండా సరిచూసుకోవాలని, తేదీ, రైతు పేరు, ఫోన్ నంబర్, ధాన్యం కొనుగోళ్ళ పూర్తి వివరాలతో రిజిస్టర్లలో సక్రమంగా నమోదు చేయాలని, తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు పూర్తిచేసి, అదే రోజు సంబంధిత మిల్లులకు తరలించాలని, కేంద్రాల్లో ఎక్కువ రోజుల వరకు నిల్వ చేయకూడదని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు.అంతకుముందు రైస్ మిల్లును సందర్శించి ధాన్యం లోడింగ్ అన్ లోడింగ్ స్టాక్ రిజిస్టర్ పరిశీలించి సమర్ధ నిర్వహణకు తగు సూచనలు చేశారు.

## వాలీబాల్ సమ్మర్ క్యాంప్ ప్రారంభం



**గుండుమాల్ మేజర్ న్యూస్:** గుండుమాల్ మండల కేంద్రంలో శుక్రవారం నాడు ఎ కె స్పోర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో వాలీబాల్ సమ్మర్ క్యాంపు శిక్షణ శిబిరాన్ని నారాయణపేట జిల్లా డివైయస్‌వో వెంకటేష్ శెట్టి ప్రారంభించారు కార్యక్రమం లో నారాయణపేట కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటప్ప ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి. మల్లికార్జున్ ఎ కె స్పోర్ట్ అకాడమీ టీం సభ్యులు కోచ్ మహమ్మద్ సాదిక్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ శ్రీనివాసులును సన్మానించిన జిల్లా కలెక్టర్



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** గతనెల 29వ,తేదీన మండల కేంద్రంలో నిర్వహిం చిన భూభారతి''చట్టంపై అవగాహన సదస్సును విజయవంతంగా నిర్వహించి నందుకు, మండల రెవిన్యూ పరిపాలనలో ఉత్తమ సేవలు, పనితీరును కనబరిచినందుకు, మెచ్చుకుంటూ,మండల తహసిల్దార్ శ్రీనివాసులును జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,అదనపు కలెక్టర్(రెవిన్యూ) మోహన్ రావులు శాలువా, పుష్పగుచ్చం, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. పలువురు మండల నాయకులు, పెద్దలు, మండల ప్రభుత్వ అధికారులు, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తహసిల్దార్ శ్రీనివాసుకు శుభాకాంక్షలు తెలిపారు.

## తహసీల్దార్ కె ఎల్లన్న ను సన్మానించిన జిల్లా కలెక్టర్



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** గత నెల 30వ,తేదీన మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలోని శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం ప్రాంగణం లో నిర్వహించిన "భూభారతి' 'చట్టంపై అవగాహన సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు,మండల రెవిన్యూ పరిపాలనలో ఉత్తమ సేవలు, పనితీరును కనబరిచినందుకు,మెచ్చుకుంటూ,మండల తహసిల్దార్ కె ఎల్లన్నను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,అదనపు కలెక్టర్(రెవిన్యూ) మోహన్ రావులు శాలువా, పుష్పగుచ్చం, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మండల నాయకులు,మండల ప్రభుత్వ అధికారులు ,తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తహసిల్దార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక విధానాలకు వ్యతిరేకంగా మే 20న సార్వత్రిక సమ్మె: పుట్ట ఆంజనేయులు




**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రం లోనీ సిఐటియు జిల్లా కార్యాలయంలో ఎం. రాజు అధ్యక్షతన సిఐటియు కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మే 20న దేశంలోని, రాష్ట్రంలోని అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జరుగుతుందని అన్ని రంగాల కార్మికులు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 1886లో కార్మికులు రక్త తర్పణ చేసి 8 గంటల పని దినం సాధించుకున్నారని అట్టి 8 గంటల ను నరేంద్ర మోడీ ప్రభుత్వం 12 గంటలుగా మార్చాలని నిర్ణయించిందని అన్నారు .1926 లో భారత దేశంలో తెల్ల దొరల కాలంలో కార్మిక వర్గం పోరాడి ట్రేడ్ యూనియన్ చట్టం, బోనస్ చట్టం, గ్రాట్యూటీ చట్టం, పీఎఫ్ చట్టం ,ఈఎస్ఐ చట్టం తదితర 29 కార్మిక చట్టాలను పోరాడి సాధించుకున్నారని అట్టి చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్స్ పేరుతో యజమానులకు పెట్టుబడిదారులకు, కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మికులను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ పార్లమెంటులో ఆమోదం చేశారని వాటిని తిప్పికొట్టేందుకు కార్మిక వర్గం మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయబోతున్నారని అట్టి సమ్మెను జయం జయప్రదం చేసే కర్తవ్యం కార్మిక వర్గం పైన ఉన్నదని అన్నారు. 2019లో లేబర్ కోడ్స్ పార్లమెంటులో ఆమోదం పొందిన గత ఐదు సంవత్సరాలుగా కార్మిక వర్గం పోరాట ఫలితంగా అమలు కాకుండా ఆపగలిగామన్నారు. నేడు అమలు చేసేందుకు బిజెపి ప్రభుత్వం వు విల్లు ఊరుతుంది అని విమర్శించారు . కావున 4 లేబర్ కోడ్స్ రద్దు అయ్యేందుకు ఉద్యమిస్తామని అన్నారు. కార్మిక వర్గాన్ని ఐక్యంగా ఉండకుండా మతం పేరుతో రాజకీయం చేస్తూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ హిందూ ,ముస్లిం ఘర్షణలు పెడుతూ పేద ప్రజలను డైవర్టు చేస్తుందని కార్మికులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. 1శాతం ధనవంతుల దగ్గర 70% సంపద ఉండగా నేడు 50 శాతం ప్రజల దగ్గర 3 శాతం సంపద ఉందని పేదలు బతకడమే కష్టంగా మారిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ ఫ్లోర్ లెవెల్ వర్కర్ కు రోజు కూలి 17 రూపాయలు ఉండాలడం అన్యాయమన్నారు .అదే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్నేహితుడు ఆదానికి ఒక నిమిషానికి 90 కోట్లు, ఒక రోజుకు 1612 కోట్లు ఆయన సంపద అంత ఉన్న కార్పొరేట్ టాక్స్ వారికి మాఫీ చేస్తున్నారని విమర్శించారు. కావున అన్ని రంగాల కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు పోరాడేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయడమే మన ముందున్న కర్తవ్యం అని అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, కే సునీత, జిల్లా సహాయ కార్యదర్శులు ఆర్ .ఎన్ . రమేష్ ,సూర్య వంశం రాము, సిఐటియు జిల్లా కోశాధికారి జి. శారద, సిఐటి యు జిల్లా కమిటీ సభ్యులు బి. నారాయణమ్మ, నందిమల్ల రాములు, శ్రీనివాసులు, జ్యోతి, బి. కవిత, బాల కిష్టమ్మ ,పార్వతమ్మ, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## రాచాల ఎఫెక్ట్... నూతన భవనంలోకి ప్రభుత్వ కళాశాల వసతి గృహం

### - రాచాలకు ధన్యవాదాలు తెలిపిన విద్యార్థులు







**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి మండలం నాగవరం గ్రామంలోని రేకుల షెడ్డులో ఉన్న ప్రభుత్వ కళాశాల బాలుర వసతి గృహాన్ని జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల వెనుక భాగంలోని భవనంలోకి మార్చారు. గత నెల ఏప్రిల్ నాలుగో తేదీన కళాశాల వసతి గృహాన్ని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ సందర్శించారు.రేకుల షెడ్డులో విద్యార్థుల ఇబ్బందులను తెలుసుకొని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాడు. విద్యార్థుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించడం సరికాదని వెంటనే ప్రభుత్వ లేదా ప్రైవేటు భవనంలోకి కళాశాల వసతి గృహాన్ని తరలించడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వసతి గృహం మార్పులో నిర్లక్ష్యం చేస్తే విద్యార్థులతో కలిసి ఆందోళన చేపడుతామని ఆరోజు హెచ్చరించారు.దీంతో స్పందించిన కలెక్టర్ వనపర్తి పట్టణంలో భవనాలపై ఆరా తీసి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వెనుక భాగంలో ఉన్న భవనాన్ని ప్రభుత్వ కళాశాల వసతి గృహంగా మార్చి ఏప్రిల్ 30 తారీఖున మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి గార్లకు ప్రారంభించారు. కళాశాల వసతి గృహ మార్పులు తెలుసుకున్న బీసీ పొలిటికల్ జేసి నాయకులు శుక్రవారం వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నతంగా రాణించుటకు కృషి చేయాలని కోరారు. కళాశాలను నూతన భవనంలోకి మార్చినందుకు విద్యార్థులు రాచాల యుగంధర్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు. కళాశాలను సందర్శించిన వారిలో వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రాష్ట్ర కార్యదర్శి వెంకటన్న గౌడ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, అస్కని రమేష్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు పేదలకే చెందాలి: బీజేపీ నాయకులు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండలం కంబాల పూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ నిర్వహించిన గావ్ చలో బస్తీ చేలో కార్యక్రమంలో భాగంగా గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సందర్శించిన రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి మరియు మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ నాయుడు, అలాగే గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్వహణలో గ్రామసభలు పెట్టకుండా ఇందిరమ్మ కమిటీ పేరుతో ఎవరికి చెప్పకుండా నచ్చిన వారికి ఇండ్లను మంజూరు చేస్తున్న విషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శి ఆంజనేయులుని బిజెపి జిల్లా అధ్యక్షుడు పి నారాయణ అడిగి వివరాలు తెలుసుకోవడం జరిగింది. బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ కేంద్ర ప్రభుత్వం 261,000 ప్రతి ఇంటి నిర్మాణం కోసం ఇస్తుంటే అందులో కనీసం ఒక భారతీయ జనతా పార్టీ కార్యకర్తను కూడా మెంబర్గా తీసుకోలేదు, అలాగే గ్రామీణ జాతి ఉపాధి హామీ పథకంలో నీటి కొరతకు గాను కావలసిన నీటి బబుల్స్ ను అందించాలని వారు సూచించారు. మండల నూతన కమిటీ నామినేషన్ తీసుకోవడానికి మండల ఇన్చార్జి రాఘవేందర్ గౌడ్ రావడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో ఉన్న సీనియర్ నాయకులు భీమిరెడ్డిని జిల్లా అధ్యక్షుడు డి నారాయణ మరియు సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి శాలువతో సన్మానించడం జరిగింది. అలాగే జానంపేట గ్రామం నుండి 20 మంది యువకులు భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. ఇందులో భాగంగా మాజీ జడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని వారిని పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమం మండల అధ్యక్షుడు నలవోతుల విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రాములు , జానీ రాజేష్ శివ నరేందర్ రెడ్డి, కార్తీక్ చిట్టి రాజుల శివ, వెంకటేష్ దేవా చారి, భాజపా సీనియర్ నాయకులు గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సివిల్ సప్లై గోదాం హమ్మాళి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్, బాలయ్య పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేశన్లు, అసోసియేషన్లు, జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ల పిలుపులో భాగంగా సమ్మెలో తెలంగాణ సివిల్ సప్లై హమాలీస్ పాల్గొంటామని తెలియజేస్తూ సమ్మె నోటీసు సివిల్సప్లై గోదాం ఇన్చార్జ్ శశిధర్రావుకు అందజేశారు, సందర్భంగా బాలయ్యమాట్లాడుతూ హమాలీలను బానిసత్వంలోకి నెట్టే 4 లేబర్ కోడ్ లను రద్దు చేయమని డిమాండ్ చేశారు, అదేవిధంగా సివిల్ సప్లై హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26,000 ఇవ్వాలన్నారు, ప్రమాదాలు వల్ల చనిపోతే 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని 50 సంవత్సరాల పైబడిన కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పెద్ద సంఖ్యలో హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

## అంగన్వాడి ఉద్యోగులను పర్మినెట్ చేయాలి

### - సిఐటియు అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అంగన్వాడి ఉద్యోగులను పర్మినెట్ చేయాలని సిఐటియు అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మే 20వ తేదీన జరిగే దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెలో అంగన్వాడీ టీచర్స్ ఆయాలు పాల్గొంటామన్నారు, కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ కు బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ ఐసిడిఎస్ను బలహీనం చేస్తుందన్నారు, ఉపసంహరించుకోవాలని అన్నారు, నాణ్యమైన ట్యాబ్లు డేటాప్యాక్ 5జి నెట్వర్క్ సౌకర్యం ఇవ్వాలన్నారు. అదేవిధంగా అంగన్వాడీ ఉద్యోగులకు నెలకు కనీస పెన్షన్ 9వేలు ఇవ్వాలని 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించి అంగన్వాడీలను కార్మిక చట్టాల పరిధిలోకి తేవాలన్నారు. టీచర్ల కు కనీస వేతనం 32వేలు, ఆయాకు ఆరు వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ సుదర్శన్ కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ కల్వకుర్తి ప్రాజెక్టు కమిటీ కార్యదర్శి జయమ్మ, సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు మెగా జాబ్ మేళా




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నారాయణపేటలోని ఎస్.ఆర్.గార్డెన్స్ లో నిర్వహించ తలపెట్టిన మెగా జాబ్ మేళాకు చదువుకొని ఖాళీగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో హాజరై ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న సూచించారు. శుక్రవారం నారాయణపేట ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులతో కలిసి తిప్పన్న మాట్లాడారు. భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో శనివారం ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. మెగా జాబ్ మేళాలో సుమారు 50 కంపెనీలు పాల్గొంటాయని వివరించారు. ఈ సదావకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఫౌండేషన్ సభ్యులు పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, గోపాల్ గౌడ్, హన్మంతు ముదిరాజ్, నర్సింహనాయుడు, అశోక్, చామకూర నగేష్, ఉడ్మలగిద్ద అశోక్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణన.. దేశానికే దిక్సూచిగా మారింది" -బండి వేణుగోపాల్




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** దేశం అనుసరించేలా రాహుల్ గాంధీ దూరదృష్టి తో చేసిన ఆలోచన, రేవంతన్న అమలు చేసి, చూపెట్టేందుకు తెలంగాణ రాష్ట్రం ముందడుగు వేసి కులగణన చేయుటలో చూపించిన చొరువతోనే, ఈరోజు రోల్ మోడల్ గా నిలిచేలా చేసిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి మన పాలమూరు ముద్దుబిడ్డ రేవంతన్నను అభినందిస్తూ ఆశీర్వదించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోరారు. శుక్రవారం పట్టణములోని వార్డ్ 16 నందు ఏర్పాటుచేసిన విస్తృత కార్యకర్తల సమావేశం నందు బండి వేణుగోపాల్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టడం ద్వారా.. సామాజిక, ఆర్థిక, విద్యా రంగాల్లో ఎవరెవరు వెనుకబాటుతనం లో ఉన్నారనే విషయం తేటతెల్లమవుతుం దన్నారు. లేటైన లేటెస్ట్ గా కులగణన చారిత్రాత్మక నిర్ణయం అని రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇవ్వండని ఇది మోడీ-బిజెపి ఘనతే అని, చిలక పలుకులు పలకడం సిగ్గుచేటన్నారు. 11 ఏళ్లుగా కులగనన విషయంలో సాగదీస్తూ వచ్చిన బిజెపి ,అకస్మాత్తుగా జనాభా లెక్కలతో పాటే కులగణన చేపడతామనేలా జ్ఞానోదయం కలిగించిన ఆ భగవంతున్ని, రాహుల్ గాంధీకి, బిజెపిపార్టీ రుణపడి ఉండాలన్నారు. తదనంతరం జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమం కూడా నిర్వహిస్తూ... రాజ్యాంగాన్ని అవమానిస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ పాలన కొనసాగిస్తున్న బిజెపికి తగిన బుద్ధి చెప్పి మన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం మనకు అహింస శాంతి సిద్ధాంతాలను అలవర్చిన మహాత్ముని స్మరించుకుందాం అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందాం అందుకే జై బాబు జై భీమ్ జై సబితా నినాలతో ఉద్యమిద్దామన్నారు. ఇట్టి కార్యక్రమంలో మనోహర్ ప్రసాద్ గౌడ్ కురువ సుధాకర్ పాల్గొన్నారు. 16 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కమిటీను నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి సలీం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వార్డ్ అధ్యక్షునిగా నవీన్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా మడివాల్ అశోక్, ఉపాధ్యక్షులుగా దీపక్ కళ్యాణి, మిస్కిన్ శంకర్, కార్యదర్శులుగా వంశీ , జి.అశోక్, సోషల్ మీడియా ఇన్చార్జ్ గా బసనోళ్ల లోకేష్. ప్రత్యేక ఆహ్వానితులు తుల్జారాం, హంసరాజ్, రామ్ రెడ్డి లను ఎన్నుకోవడం జరిగింది.

## అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి : బీఆర్ఎస్ నాయకులు



**కృష్ణ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లను అర్హులకే కేటాయించాలని మండల బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓ విజయలక్ష్మి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువ నాయకులు శివరాజ్ పాటిల్,మాజీ జిల్లా సర్పంచ్ల సంఘం ఉపాధ్యక్షులు వై.శివప్ప మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అర్హుల కంటే అనర్హులే ఎక్కువగా ఉన్నారని ఇందిరమ్మ కమిటీ పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అక్రమాలకు తెరలేపి ,అధికారులు పారదర్శకంగా సర్వే చేపట్టకుండా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని వారు మండిపడ్డారు. ఇందిరమ్మ కమిటీలు ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో కాంగ్రెస్ నాయకులు, బంధువులు, కార్యకర్తల పేర్లను నమోదు చేయడం సిగ్గుచేటన్నారు. ఎన్నో ఏళ్లుగా గూడులేక పేదలు ఇబ్బందులు పడుతుంటే ఇళ్లు ఉన్నవారికే ఇళ్లను కేటాయించడం సరైందికాదన్ని ఆరోపించారు. అనర్హుల పేర్లను జాబితాలో నుంచి వెంటనే తొలగించి అర్హులైన లబ్ధిదారులను చేర్చి సమన్యాయం చేయాలన్నారు. లేకుంటే ఎంపీడీవో కార్యాలయాని దిగ్బంధం చేస్తామని ,బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన, నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శివరాజ్ పాటిల్,మాజీ జిల్లా సర్పంచ్ల సంఘం ఉపాధ్యక్షులు,మాజీ సర్పంచ్ వై.శివప్ప,అంజప్ప,శంకర్ నాయక్,అంబ్రేష్,భీమ్, సురేష్, వెంకటేష్,మహలింగ, సంతోష్, మారెప్ప, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నేరస్తులకు శిక్ష పడడంలో కృషి చేసినపబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసాచారినీ అభినందించిన ఎస్పీ



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలో మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నేరస్తునికి 20 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష మరియు 25 వేలు జరిమానా విధించడంలోనే కాక జిల్లాలోని వివిధ కేసుల్లో నేరస్తులకు శిక్ష పడడంలో కృషిచేసిన ఫోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, టి. శ్రీనివాసచారిని, కోర్టు లైజనింగ్ అధికారి హెడ్ కానిస్టేబుల్ సత్యంను శుక్రవారం రోజు జిల్లా పోలీసుకార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అనాదిగా అధర్మం పైన ధర్మమే గెలుస్తుంది కాబట్టి నిజాన్ని గెలిపించే బాధ్యత ప్రభుత్వ న్యాయవాదులపై ఉంటుందని ఎస్పీ గుర్తు చేశారు. పోలీసు న్యాయవ్యవస్థలో బాగా పనిచేసిన అధికారులను తప్పక గుర్తిస్తామని తెలిపారు. ప్రభుత్వపరంగా బాధితులకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు అండగా ఉండి వారి తరుపున వాదనలు వినిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇదే ఉత్సాహంతో జిల్లాలో బాగా కష్టపడి పనిచేసి నేరస్తులకు శిక్ష పడేవిధంగా చూడాలని తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగతా జిల్లాలోని పోలీసులు ఇంకా బాగా పనిచేసి జిల్లా న్యాయస్థానానికి, పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ,ఉమామహేశ్వరరావు, జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్, గోపాల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్ మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## హరి నారాయణ్ బట్టడ్ ను సన్మానించిన లయన్స్ క్లబ్ సభ్యులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మీలో ఒకరిగా నన్ను ఆదరించండి సమాజ సేవకు ఓ సైనికునిలా పనిచేస్తానని మీఅందరి ఆదర అభిమానంతో నాకు వెన్నంటినిలిచి సమిష్టి కృషి చేయడం వలన డాక్టరేట్ అవార్డు నాకు వరించిందని ప్రతి ఒక్కరు కూడా సమాజ సేవాలో స్వచ్ఛందగాముందుకు రావాలని సాటి మానువులకు సహకారం అందించినప్పుడే మానవ జన్మకు సార్థకతఅని లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ డాక్టర్ హరి నారాయణ్ బట్టడ్ అన్నారు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎస్సార్ గార్డెన్ లో డాక్టరెట్ అవార్డు గ్రహీత హరి నారాయణ్ బట్టడ్ సన్మాన కార్యక్రమంసందర్బంగా లయన్స్ క్లబ్ సభ్యులతో పాటు మహేశ్వరీ సమాజ్ బులియన్ మర్చంట్, వస్త్రావ్యాపార సంఘం మెడికల్ అసోసియేషన్ కవులు కళాకారులు సచ్చందసంస్థలు పూల మాల శాలువ తలపాగ జ్ఞపికలతో ఘనంగా సత్కరించారు అంతకు ముందు శక్తి పీఠం వ్యవస్థపకులు పూజ్యశ్రీ డాక్టర్ స్వామి శాంతనంద ఆశీర్వచనలతో పాటు సత్కరించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిఆర్ రెడ్డి కార్యదర్శి బాలాజీ కాంబ్లె కోశాధికారి మోహన్ శ్రీనివాస్ లాహోటి డాక్టర్ వై మల్లి కార్జున్ ఆత్మరాం ఏడికే జనార్దన్ కన్న జగదీశ్ రవి గౌడ్ ఉమాకాంత్ గందె సదానంద్ చారి కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగ పర్చుకోవాలి

## - ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్

## - పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు, పలకలు పంపిణి



**లింగాల, మేజర్‌న్యూస్:** విద్యార్థుల చక్కటి జీవితానికి పునాది వేసవి సెలవుల సాధన అని చదువులో రాణించేందుకు విద్యార్థులు ఈ వేసవి సెలవులను సద్వినియోగపర్చుకోవాలని ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ సూచించారు శుక్రవారం మల్లి ప్రమీల లింగయ్య జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు లింగాల రామాలయంలో విద్యార్థులకు వేసవి సెలవుల్లో ఉచిత ట్యూషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పిల్లలకు నోటు పుస్తకాలు ,పెన్నులు, పలకలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు సాధించవచ్చునని అన్నారు. ప్రాథమిక తరగతుల్లో పరిజ్ఞానం కలిగినప్పుడే ఉన్నత విద్యలో పట్టు సాధించవచ్చునని అందుకోసం ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు చిన్నారులకు వేసవి సెలవుల్లో ట్యూటర్ల చేత ఉచితంగా ట్యూషన్లు చెప్పించి చేయూతనివ్వడం అందరికీ ఆదర్శనీయమని నిర్వాహకులకు అభినందించారు. విద్యార్థులు చక్కని క్రమశిక్షణ అలవర్చుకొని ప్రభుత్వం, దాతలు విద్యాభివృద్ధికి కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చదువుకు పేదరికం అడ్డు ఆటంకం కాదని పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని అన్నారు. విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మల్లి రాజ్ కుమార్, ట్యూటర్లు గోదారి స్వాతి ,భారతి తదితరులు పాల్గొన్నారు.

# హిందు ధర్మ ప్రాణదాత జగద్గురు ఆదిశంకరులు



**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** జగద్గురు ఆదిశంకరా చార్యుల జయంతిని పురస్కరించుకొని శంకర సేవా సమితి ఆధ్వర్యంలో జయంతి మహెూత్సవాలను దేవ్‌జి నివాసంలో వైభవంగా నిర్వహించారు ఈసందర్భంగా స్వామి వారి ఉత్సవమూర్తికి మహా పంచామృతాభి షేకం శ్రీ శారద భజన మండలి ఆధ్వర్యంలో మహిళలచే సామూహిక లలిత సహస్ర నామ పారాయాణం సామూహిక కుంకుమార్చన అంతకుముందు ఆదిశంకరా చార్యుల ఉత్సవ మూర్తి శోభయాత్ర పల్లకి సేవా నిర్వహించారు అనంతరం శక్తి పీఠం వ్యవస్థపకులు పూజ్యశ్రీ డాక్టర్ స్వామి శాంతనంద మాట్లాడుతు శంకరా చార్యుల విజయ గాథను వివరిస్తూ సనాతన దర్మం నేడు నిలబడటానికి మూలకారకుడుజగద్గురుఆదిశంకరులని కొనియాడుతూ దేశంలో చతురామన్న యాపితాలను స్థాపించి ధర్మాన్ని రక్షించినధర్మ సంస్థపాణచార్యూలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ధరణి ధర్ దీక్షిత్ విద్యాధర్ దీక్షిత్ దీరజ్ దీక్షిత్ ఉట్కూర్ శివానంద్ పురోహిత్ ఉట్కూర్ విభావసు పురోహిత్ అర్చకులు వేణు గోపాల్ చార్యులు పద్మావతి రాజేశ్వరి మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యార్థులను అభినందించిన జిల్లా ఎస్పీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను నారాయణపేట జిల్లా ఎస్పి యోగేష్ గౌతం సన్మానించి అభినందించారు. నారాయణపేట జిల్లా కేంద్రం లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఫర్హాన 571/600, సింధుప్రియ 571/600, రాఘవిక 566/600, శివాని 558/600 కోస్గి విద్యారులు ఈ రోజు ఉదయం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ను ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ వారికి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించి అభినందించారు. విద్యార్థులు ఇదే ఉత్సాహంతో బాగా చదవి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎస్పి సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించాలని తెలిపారు. విద్యార్థులు బాగా చదవడం వల్లనే వారి జీవితాలు మారుతాయని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు

## - బిజెపి కుల గణన అంటే వెనుకబడిన వర్గాల అభివృద్ధి పాలన





**గద్వాల మేజర్ న్యూస్:** దేశ వ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టాలని నిర్ణయించిన ప్రధాని నరేంద్ర మోడీకి గద్వాల పట్టణ కేంద్రంలోని వైఎస్సార్ చౌక్ దగ్గర బిజెపి జిల్లా అధ్యక్షుడు టి. రామాంజనేయులు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ 60 ఏళ్ల పాలనలో ఏనాడు కాంగ్రెస్ దేశంలో కుల గణన చేపట్టలేదు. బీసీల హక్కులను కాలరాయడం, బీసీల రిజర్వేషన్లను అణచివేయడమే కాంగ్రెస్ చరిత్ర. జన గణనలో కుల గణనను చేర్చడం ద్వారా ప్రధాని మోదీ ఈ దేశానికి అభినవ అంబేద్కర్‌గా నిలిచారు. ఒడ్డెక్కేదాకా ఓడ మల్లప్ప, ఒడ్డెక్కినంక బోడ మల్లప్ప అన్నట్టుంది కాంగ్రెస్ వైఖరి. ఇన్నేండ్లు అధికారంలో ఉండి కూడా, ఓబీసీ ల కులగణన చేయాలనే సోయి లేని కాంగ్రెస్ పార్టీ. ఈరోజు బిజెపి చేయదలచిన కులగణనను తమ విజయం అని చెప్పుకోడానికి సిగ్గుపడాలి. శాస్త్రీయ పద్ధతిలో అన్ని కులాల వివరాలు సేకరించి, వారి సంక్షేమం కోసం ప్రణాళికలు రూపొందించాలన్న ఉద్దేశంతో కులగణన చేపట్టనున్నారు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ. బిజెపి ప్రభుత్వం కులగణనకు ఎప్పుడూ సానుకూలంగానే ఉంది, శాస్త్రీయమైన కులగణన జరిగితే వెనకబడిన వర్గాలకు ఆర్థిక - సామాజిక లాభాలు అందుతాయని మా నమ్మకం. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వారి విజయమని జబ్బలు చరుచుకుంటున్న కాంగ్రెస్ పార్టీ, 6 దశాబ్దాలుగా కులగణన ఎందుకు చేయలేదో చెప్పాలి. దేశ జనగణన లో భాగంగా కులగణనను చేపట్టి, దాని ఆధారంగా వెనకబడిన వర్గాలకి ఆర్థిక - సామజిక - సంక్షేమ లాభాలు చేకూర్చాలని ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయాన్ని మేమంతా స్వాగతిస్తున్నాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, అక్కల రమాదేవి,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే,జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహ, జిల్లా ఓబీసి మోర్చా అధ్యక్షుడు జిల్లా మైనార్టీ మోర్చ అధ్యక్షుడు మాలిమ్ ఇసాక్,ఐటి సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్,బిజెపి నాయకులు ఢిల్లీవాల కృష్ణ,మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి, శ్రీనివాసులు ,బిజెపి నాయకులు బాలేశ్వర్ రెడ్డి,మోహన్ రెడ్డి, రమేష్,వెంకటేష్, నరసింహ తదితరులు ఉన్నారు.

# నాణ్యమైన బోధనా పద్ధతులతో ఉత్తమ ఫలితాలు

## - రెయిన్బో పాఠశాల ప్రిన్సిపల్ మమత



**పాలమూరు మేజర్ న్యూస్:** నాణ్యమైన బోధన పద్ధతులతోనే ప్రతి ఏటా ఉత్తమ ఫలితాలు తీసుకురాగలు గుతున్నామని రెయిన్బో పాఠశాల ప్రిన్సిపల్ మమత తెలిపారు. శుక్రవారం సూర్య దినపత్రిక విలేఖరితో ఆమె ప్రత్యేకంగా మాట్లాడారు. తమ పాఠశాలలో ప్రాథమిక స్థాయిలోనే ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని సబ్జెక్టుల పైన ప్రాథమిక అంశాలు నేర్పేందుకు కృషి చేస్తున్నామన్నారు. విశాలమైన తరగతి గదులు, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు, ఆహ్లాదకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారని పేర్కొన్నారు. 600 మార్కులకు గాను మహమ్మద్ హుస్సేన్ 575, శామ్యూల్ విక్టర్ 572, మెహరీన్ ఫాతిమా 571, కుందన ప్రియ 570 మార్కులు సాధించగా,మొత్తం 74 మంది విద్యార్థుల్లో 61 శాతం విద్యార్థులు 500 మార్కులు పైగా సాధించి విజయ ఢంకా మోగించారని తెలిపారు. తల్లిదండ్రులు ప్రోత్సాహం, యాజమాన్యం దిశా నిర్దేశం, ఉపాధ్యాయులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతున్నామన్నారు. సిలబస్ పూర్తయిన వెంటనే సబ్జెక్టు, ఆబ్జెక్టివ్ పద్ధతిలో ప్రతిరోజు ప్రత్యేక పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు ప్రశ్న పత్రం పట్ల అవగాహన కల్పిస్తామన్నారు. ఫలితంగా ఆయా సబ్జెక్టులో విద్యార్థుల బలహీనత స్థాయిని గుర్తించి ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేస్తామన్నారు. కేవలం తరగతి పుస్తకాల పరిజ్ఞానమే కాకుండా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆయా రంగాల్లో అనుభవం కలిగిన వారిని పాఠశాలకు ఆహ్వానించి ప్రత్యేక తరగతులు నిర్వహించి, మార్గ నిర్దేశం చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.



# ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన విశ్రాంత పిఈటి బి.గోపాలం





**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని సాయి జ్యోతి స్కూల్ ప్లే గ్రౌండ్ లో శుక్రవారం జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి.గోపాలం ముఖ్యఅతిథిగా పాల్గొని ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బి.గోపాలం మాట్లాడుతూ... ఆటల వలన పిల్లలకు ఆరోగ్య శారీరక పెరుగుదల ,ఎముకల వృద్ధి కండరాలు బలంగా తయారవుతాయని, శారీరక శ్రమతో ఒత్తిడి ఆందోళన తగ్గుతుందని ,బరువు అదుపులో ఉంటుందని, క్రమశిక్షణ, అంకితభావము, సమయపాలన పెంపొందునని, మానసిక ఉల్లాసము సంపూర్ణ ఆరోగ్యము కలుగుతాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుకే పరిమితము చేయ కుండా క్రీడలకు అలవాటు చేయాలని, ఆటలు పిల్లలకు జీవిత నైపుణ్యాలను నేర్పుతాయని , చదువుతోపాటు క్రీడలలో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని బి.గోపాలం అన్నారు. క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని ,వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో పాల్గొంటున్న బాల బాలికలకు రెండు రోజుల్లో క్రీడా దుస్తులు, క్రీడా పరికరాలను అందజేస్తానని, నేను కూడా రోజు శిబిరంలో పాల్గొంటానని,వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ఉచితంగా నిర్వహిస్తున్న పి ఈ టి రమేష్ కుమార్ ను బి.గోపాలం అభినందించారు. కోచ్ పి ఈ టి రమేష్ కుమార్ మాట్లాడుతూ, శిక్షణ శిబిరం రోజు ఉదయం 6 నుండి 8 గంటల వరకు, సాయంకాలము 4 గంటల నుండి 6 గంటల వరకు ఈ నెల 31 వరకు శిబిరం కొనసాగుతుందని,ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో పాల్గొంటున్న బాలబాలికలకు వివిధ క్రీడలలో మెరుగైన శిక్షణ ఇచ్చి ,క్రీడా పాఠశాలకు , సైకిలింగ్, వాలీబాల్ క్రీడా అకాడమీ లకు పంపుతామని, పిల్లలకు ఖో ఖో,టెన్నికాయిట్ స్కిల్స్ నేర్పుతానని, ఈ వేసవి క్రీడ శిక్షణ శిబిరాన్ని జిల్లా సైక్లింగ్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ,వాలీబాల్ కోచ్, పి ఈ టి, ఎన్ .రాఘవేందర్ సహకారంతో నిర్వహిస్తునని, ఉచిత వేసవి క్రీడా శిక్షణా శిబిరాన్ని బాలబాలికలు సద్వినియోగం చేసుకోవాలని రమేష్ కుమార్ తెలిపారు. మిగతా వివరాలకు 77 02 71 3139.ను సంప్రదించగలరు.

## తహసీల్దార్ శ్రీనివాసులును సన్మానించిన జిల్లా కలెక్టర్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** గత నెల 29వ,తేదీన మండల కేంద్రంలో నిర్వహించిన"భూభారతి"చట్టంపై అవగాహన సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు,మండల రెవిన్యూ పరిపాలనలో ఉత్తమ సేవలు, పనితీరును కనబరిచినందుకు, మెచ్చుకుంటూ, మండల తహసిల్దార్ శ్రీనివాసులును జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,అదనపు కలెక్టర్(రెవిన్యూ) మోహన్ రావులు శాలువా,పుష్పగుచ్ఛం,జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. పలువురు మండల నాయకులు,పెద్దలు,మండల ప్రభుత్వ అధికారులు, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తహసిల్దార్ శ్రీనివాసుకు శుభాకాంక్షలు తెలిపారు.

## పదవ తరగతి ఫలితాల్లో శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ ప్రభంజనం

### - విద్యార్థులను అభినందించిన చైర్మన్ నరేందర్ జి



**కోయిల్ కొండ మేజర్న్యూస్:** మండలంలో పారుపల్లి గ్రామపం చాయతీలోని శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్లో చదువుతున్న పదవతరగతి విద్యార్థులు పరీక్షల్లో అత్యధిక మార్కుల సాధించి మండలంలోని ప్రభంజనం సృష్టించారు . ఈ సందర్భంగా శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ జీ మాట్లాడుతూ, మండలంలోని ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థుల మార్కుల వివరాలు హరిత 573 , శ్రావణి 571, నందిని 569, శ్వేత 567 ,చందన 566 , నందిని 561, అక్షిత 561,జ్యోతి 557, శోభారాణి 553, శివకుమార్ 551, భాను ప్రకాష్551, ప్రేమ్ సాయి550, శివ శరణ్550, దక్షి 544, సింధుజ 544,శశికిరణ్ 543, నాగేష్ 542, ఉపేందర్ 540 మార్కులు సాధించడం జరిగిందని ఆయన తెలియజేశారు. విద్యార్థులు బాగా చదువుకొని పదవ తరగతి పరీక్ష లో మంచి ఫలితాలు సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. అదే విధంగా పదవ తరగతి మార్కులలో విద్యార్థులు ఇంతటి ఘన విజయానికి కారకులైన ఉపాధ్యాయులకు ,విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేసి విద్యార్థులను చైర్మన్ నరేందర్ జీ, ప్రధానోపాధ్యాయురాలు సుహారా అభినందించారు.

## పసిబిడ్డకు రక్తదానం చేసిన యువశక్తి ఫౌండేషన్ సభ్యుడు




**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** మానవత్వంతో స్పందించి 5 రోజుల పసిబిడ్డకు రక్తదానం చేసి పసిబిడ్డ ప్రాణాలు కాపాడారనీ యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన సంధ్య జిల్లా ఏరియా హాస్పిటల్ లో డెలివరీ కావడం తో పుట్టిన పాపకు రక్తకణాలు పడిపోవడంతో డాక్టర్స్ వెంటనే ఎబి పాజిటివ్ బ్లడ్ ఎక్కించాలనితెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లా బ్లడ్ బ్యాంకు లలో రక్తం దొరకకపోవడంతో ఆందోళనలో పడ్డ కుటుం బ సభ్యులు స్థానికుల సమాచారం మేరకు యువశక్తి ఫౌండేషన్ ని ఆశ్రయించారని మానవత్వంతో వెంటనే స్పందించిన ఫౌండేషన్ మెంబెర్ నవీన్ రక్తదానం చేసి పసిబిడ్డ ప్రాణాలకు అండగా నిలబడటం జరిగిందని తెలిపారు.కొన్ని నిమిషంలోనే బ్లడ్ అరెంజ్ చేయడం.కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ కి ప్రత్యేకంగా అభినందనలు తెలిపా రని అన్నారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, శ్రీకాంత్ , మరియు నరేష్,మేకల శివ, అశోక్ గౌడ్, మోహన్ కుమార్,అంజి సోమేశ్ పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంలో ఆర్‌డివోలు, తహసిల్దార్‌లు, కీలకం

### - అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం కేటాయించాలి - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం నాడు చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణ రావుతో కలిసి భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, నీట్ పరీక్ష ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లు, ఎస్.పి లతో రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్లు, అమరేందర్, దేవ సహాయం, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగేలా కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇండ్లకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. లబ్దిదారుల ఎంపిక ఎంతవరకు పూర్తయితే అంతవరకు ఏరోజుకారోజు ఇన్‌ఛార్జి మంత్రుల నుంచి లబ్దిదారుల జాబితాకు ఆమోదం తీసుకోవాలని అలాగే ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో కనీసం 500 ఇండ్లను కేటాయించి లబ్దిదారులను ఎంపిక చేయాలని సూచించారు. హౌసింగ్ కోసం ప్రత్యేకంగా ప్రతి మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. ప్రతిరోజు ఇంచార్జి మంత్రులతో సమన్వయం చేస్తూ అర్హుల జాబితా ప్రకటించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని, మే 10వ తారీఖు లోపు పూర్తి స్థాయిలో ఇండ్లు గ్రౌండ్ చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అధికారుల తో మాట్లాడుతూ, %ా%.. జిల్లాలో భూ భారతి చట్టం అమలు చేయనున్నమండలంలోని గ్రామాలలో రైతుల నుంచి భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులను ఆహ్వానించాలని అధికారులకు తెలియజేశారు. జిల్లాలో ఎంపిక చేయబడిన మండలంలోని ప్రతి గ్రామంలో హెల్ప్ డెస్క్ లను , దరఖాస్తు సెంటర్ లను ప్రారంభించాలని. అధికారులు గ్రామాలకు వెళ్ళే ముందు ప్రజలందరికీ తెలిసేలా చాటింపు వేయించాలని, దరఖాస్తు ఫారాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా,అత్యధిక ఖర్చుతో చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా త్వరితగతిన పూర్తిచేసి జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఆమోదం తీసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించినారు. ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితా లో నిరుపేదలు ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనర్హులను ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎట్టి పరిస్థితుల్లోనూ ఎంపిక చేయవద్దని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలను పాటించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ఇసుకను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. మండలాలో ఎంపిక చేసిన పైలట్ గ్రామాలలో గ్రౌండింగ్ పూర్తి చేసి బేస్మెంట్ వరకు నిర్మించిన లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి లక్ష రూపాయల ఆర్థిక సహాయం కూడా అందించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు, మిగతా లబ్ధి దారులు పనులు ప్రారంభించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు తహసిల్దార్లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామాన్ని జిల్లా పోలీసు శాఖ సిబ్బంది, సిబ్బంది, నిత్యజీవితంలో భాగం చేసుకోవాలి

### - ఆరోగ్యంగా ఉంటేనే పోలీసులు విధులు సమర్థవంతంగా నిర్వహించ గలుగుతారు - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది ఆరోగ్యంగా ఉండటానికి క్రమం తప్పకుండా, సమయం దొరికినప్పుడల్లా వాకింగ్, రన్నింగ్, యోగ, వ్యాయామం చేయడం తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు,శుక్రవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని పోలీసు అధికారులకు, సిబ్బందికి దృశ్యశ్రవణ మాధ్యమం ద్వారా డాక్టర్ మురళీధర్ తో ఆరోగ్య సమస్యలు - జాగ్రత్తల గురించి రావుల గిరిధర్ జిల్లా పోలీసులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసుశాఖలో పనిచేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది ఉదయం సాయంత్రం వేళల్లో వ్యాయామం చేసి ఆరోగ్యవంతమైన పోలీసుగా ప్రజలకు భరోసా కల్పిస్తూ బాధ్యతగా నిలవాల్సిన అవశ్యకత ఉందని ఎస్పీ అన్నారు. వ్యాయామంలేని మానవుడు ఈ సమాజంలో అనేక రోగాలబారిన పడుతూ చిన్నతనంలోనే షుగర్, బీపీ, థైరాయిడ్, రకరకాల వ్యాధులతో మానవుని జీవితం ప్రశ్నార్థకంగా మారుతున్న ఈ తరుణంలో ప్రతి ఒక్కరు వ్యాయామంపైన శ్రద్ధ పెట్టాలని, మార్నింగ్ వాకింగ్ ఈవెనింగ్ వాకింగ్ ముఖ్యమని ఎస్పీ గారు అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ మురళీధర్ గారు మాట్లాడుతూ... పోలీసుఅధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యాన్ని పట్టించుకోకపోవడంతో ఎన్నోరకాల అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యంపై అవగాహన ఎంతో ముఖ్యమని, అలాగే వారి కుటుంబసభ్యుల ఆరోగ్యం పట్ల కూడా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు దినచర్య, జీవన విధానం మిగతావారితో పూర్తి భిన్నంగా ఉంటుందని, ఇందుకుగాను మన ఆరోగ్య పరిరక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకొనక తప్పదని అన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక, వ్యాయామం, యోగ వంటివి మన దినచర్యలో భాగం చేసుకోవాలని ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని వ్యాధుల బారినపడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదని మనం తీసుకునే అన్ని రకాల ఆహారపదార్థాలలో కల్తీ ఉంటుందని వాటిని నివారించాలని సూచించారు. కొన్ని వ్యాధులకు గతంలో వైద్యం అందుబాటులో ఉండేది కాదని ప్రస్తుత సమాజంలో ఎంతో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని ప్రత్యేకంగా మనకు అందుబాటులో గల ఆరోగ్యభద్రతను సద్వినియోగం చేసుకోవాలని, 40 సంవత్సరాలు పైబడిన ప్రతిఒక్కరు ప్రతి ఆరు నెలలకు ఒకసారైనా మన ఆరోగ్యం కోసం డాక్టర్లను సంప్రదించి మందులు వాడే దానికంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడం చాలా మంచిదని సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్, డిసిఆర్బి ఎస్సై తిరుపతి రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్స్ కళాశాల విద్యార్థులను సన్మానించిన అఖిలపక్షం నాయకులు

### - విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి వనపర్తికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి

### - అఖిలపక్ష జిల్లా ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన స్కాలర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించారు శుక్రవారం వనపర్తి జిల్లా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో వనపర్తి లో 10 వ తరగతి మరియు ఇంటర్ లలో రాష్ట్ర స్థాయి, జిల్లాస్థాయి మార్కులు తెచ్చుకున్న విద్యార్థినిలకు ఘనంగా సన్మానించిన ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మరియు సభ్యులు విద్యార్థులను సన్మానించారు. సీనియర్ డాక్టర్ డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి మనమరాళ్ళు అనన్య 578 ,అక్షయ 539 మార్కులు తెచ్చుకొని మా 30 వ వార్డు కే కాకుండా వనపర్తికి కీర్తి తెచ్చారని వారికి మా హృదయపూర్వక అభినందనలు. అలాగే స్కాలర్స్ కాలేజీలో ఇంటర్ విద్యార్థినిలు రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి మార్కులు తెచ్చుకుని వనపర్తికి మంచి పేరు తెచ్చి రాష్ట్రంలో ఉన్న కార్పొరేటర్ కాలేజీలు స్కూలు మా ముందు దిగదుడుపు అని తేల్చారు. కనుక వనపర్తి చుట్టుపక్కల తల్లిదండ్రులు కార్పొరేటర్ కాలేజీలకు మీ పిల్లలను పంపకుండా వనపర్తి లోని గవర్నమెంట్ లేదా ప్రైవేట్ కాలేజీలో మాత్రమే చదివించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిల తల్లిదండ్రులు, స్కాలర్స్ కాలేజ్ ప్రిన్సిపాల్,స్టాఫ్ ,సతీష్ యాదవ్ తో పాటు వెంకటేశ్వర్లు, కొత్త గోళ్ళ శంకర్, గౌని కాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, శివకుమార్, కృష్ణయ్య ,నాగరాజు, రామస్వామి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సుష్మా స్వరాజ్ నిర్ణయమే జనకుల గణన ..!!

## - భాజపా పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** దేశంలో సానుకూలమైనటువంటి మార్పు బీసీల అభ్యున్నతి మహిళా సాధికారత తోనే సాధ్యమని తలచిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టబోతున్న కులగణన నిర్ణయాన్ని స్వాగతిస్తూ భాజపా పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రధాని గా ఉన్న మన్మోహన్ సింగ్ కి భారతీయ జనతా పార్టీ ప్రతిపక్ష నాయకురాలు సుష్మా స్వరాజ్ 2010 ఆగస్టు 6న వ్రాసిన లేఖలో కుల గణన చేపట్టాలని చెప్పినా కూడా బీసీల హక్కులను కాల రాయ డానికి కేవలం జనగణన మాత్రమే చేపట్టడం జరిగింది కావున కుల గణన ఆలోచన, ఘనత సుష్మా స్వరాజ్ దేనని తెలియని తెలంగాణ ప్రభుత్వం ఈ ఘనత మాదేనని చెప్తూ కేవలం ఒక వర్గానికి మేలు చేయడానికే ఓట్ల గణన చేసి దాన్ని కులగణన గా చిత్రీకరించి జబ్బలు చరుచుకోవడం విడ్డూరం అన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్తాన్ బంగ్లాదేశ్ నుండి అక్రమ చొరబాటు దారులను వెతికి వెనక్కి పంపే ఆదేశాల తర్వాత ప్రతి రాష్ట్రంలో లక్షల సంఖ్యలో పట్టుబడుతున్నారని ప్రస్తుత పరిస్థితుల్లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న ఇట్టి నిర్ణయం అత్యవసరమని ప్రజలందరూ కూడా జాతీయ జనగణన మరియు కులగణను స్వాగతిస్తున్నారని అన్నారు.

# విధుల్లో చేరిన వసతి గృహసంక్షేమ అధికారులు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణపబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా నూతనంగా నియమితు లైన జిల్లాలోని షెడ్యూల్డు కులాల అభివృద్ధిశాఖ పరిధిలో గల ఎస్సి వసతిగృహాల్లో ఖాళీగా ఉన్న ఆరు వసతిగృహాలకు ఆరు మంది వసతి సంక్షేమ అధికారులనియామకం అయినట్లు జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి కజ్జం ఉమాపతి ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. నియామకం అయిన సంక్షేమ వసతి గృహ అధికారులు జిల్లా కలెక్టరు సిక్తా పట్నాయక్ ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందని వారినుద్దేశించి కలెక్టరు విధులపట్ల అంకిత భావముతో సేవా తత్పరత, నిజాయితీ నిబద్ధత కలిగి ఉండి పేద విద్యార్థుల యొక్క అభ్యున్నతికి కృషి చేయా లని,జిల్లాలో మొత్తము-13 వసతి గృహాలకు గాను 6వసతి గృహాలలో ఖాళీలు ఉండగా ప్రభుత్వం వాటిని భర్తీ చేసిందనీ తెలిపారు. వాటిలో రాజేశ్వరి. ఎస్సి గర్ల్స్ హాస్టల్ కోస్గి .సునీత ఎస్సి గర్ల్స్,హాస్టల్ మాగనూ రు,బాబుఎస్సి బాయ్స్ హాస్టల్ మక్తల్ ,సాయి రెడ్డి ఎస్సి బాయ్స్, హాస్టల్ ధన్వాడ,ఎండి అఫ్రోజ్ , ఎస్సి బాయ్స్ నారాయణపేట,ఎం రాజ శేఖర్ రెడ్డి, ఎస్సి ఆనంద నిలయం మక్తల్ లకు నియామకము చేయటం జరిగిందని ఆయన తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ కులగణన నిర్ణయం చారిత్రాత్మకం

## మండల బిజెపి నాయకులు గువ్వని నవీన్ కుమార్



**లింగాల, మేజర్‌న్యూస్:** జనగణన, కులగణన విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమైనదని మండల బీజేపీ నాయకులు గువ్వని నవీన్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన లింగాలలో బిజెపి నాయకులు గువ్వని నవీన్ కుమార్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జనగణన, కులగణన చేపడుతామన్నా బిజెపి కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ప్రధాని నరేంద్ర మోధీ చిత్రపటానికి పాలాభిషేకం, పుష్ప అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన, కులగణన బాధ్యత పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోనిదని తెలిపారు. దేశం మరింత అభివృద్ధి పథంలో నడిచేందుకు ఇది కీలకమైనదని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దిక్కుమాలిన రాజకీయాలు చేస్తూ కులగణన గురించి ఆలోచించలేదని విమర్శించారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం వారీగా రిజర్వేషన్లు అమలవుతున్నాయని వివరించారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టడం ద్వారా భారతదేశ జనాభాలో అధిక సంఖ్యలో ఉన్న బీసీలకు విద్యా , ఉద్యోగ , పథకాల అమలుకు ఆర్థిక అంశాల్లో న్యాయం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ చేపట్టిన కుల గణన బీసీల లెక్క శాతం తీయడంలో విఫలమైందని సొంత పార్టీ నాయకులే కుల గణన మీద విమర్శలు చేశారని గుర్తుచేశారు. భారత ప్రభుత్వం చేపట్టబోయే కులగణతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ అన్ని కులాల ప్రజలకు సామాజిక న్యాయం లభిస్తుందని తెలిపారు, కులగణన, జనగణనకు ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు పసునూరి విష్ణు చారి,ఇల్లందుల శ్రీను ,మహేష్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పోలీస్ చట్టంలోని సెక్షన్ 30 కఠినంగా అమలులోకి ఉంటుంది

## - జిల్లా ఎస్పీ డి.జానకి




**మహబూబ్ నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** మే రెండువ తేదీ నుండి మే 31వ తేదీ 2025 వరకు మహబూబ్ నగర్ జిల్లా ఎస్.పి డి. జానకి మహబూబ్ నగర్ జిల్లాలో పోలీసులు 1861 పోలీస్ చట్టంలోని సెక్షన్ 30 విధించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మరియు శాంతిని కాపాడటానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు శుక్రవారం ఆమె ప్రకటనలో తెలిపారు. ఈ 30 పోలీస్‌ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదు. నిషేదిత ఆయుధములు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను మరియు జనసమూహం ప్రోగు అవుట వంటివి నిషేధం. రాళ్ళను జమ చేయుట, ధరించి సంచరించుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్ లు, డీజే లు వంటివి కూడా ఈ సమయంలో నిషేధము. నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులు అగుదురని ఎస్పి పేర్కొన్నారు. మహిళలకు, బాలికలకు భద్రత షీటీమ్స్ సేవలు మహబూబ్ నగర్ జిల్లాలో విద్యాసంస్థలు, రద్దీ ప్రదేశాల్లో షీటీమ్స్ సిబ్బంది నిరంతరం నిఘా పెట్టి మహిళల భద్రతను కాపాడుతున్నారు. వేధింపులకు గురైన వారు షీ టీమ్ నెంబరు 8712659365 లేదా డయల్ 100 కు ఫిర్యాదు చేయవచనీ మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ తెలిపారు ఏప్రిల్ నెలలో జరిగిన కార్యాచరణ మొత్తం ఫిర్యాదులు 15 కౌన్సిలింగ్ 10 రెడ్ హ్యాండెడ్ కేసులు 5 అవగాహన కార్యక్రమాలు 5 హాట్ స్పాట్ విజిట్స్ 45 కార్యక్రమా వచ్చినట్లు తెలిపారు. షీ టీమ్స్ సిబ్బంది ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్, మోడల్ స్కూల్స్, కేజీబీవీ స్కూల్స్ వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈవిటీజింగ్, ర్యాగింగ్ పోక్సో చట్టాలు మానవ అక్రమ రవాణా సోషల్ మీడియా వినియోగం గుడ్ టచ్-బ్యాడ్ టచ్ వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తును రక్షించుకోవాలని, ఎలాంటి వేధింపులకు గురైన వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. షీటీమ్స్ సిబ్బంది సివిల్ డ్రస్సుల్లో నిత్యం నిఘా నిర్వహిస్తు అవసర సమయంలో డయల్ 100 లేదా షీ టీమ్ నెంబర్ 8712659365 కు సంప్రదించండి. మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని పేర్కొన్నారు.

# బీసీ కుల గణన చేపడతామని కేంద్రం ప్రకటించడం పట్ల హర్షం

## - జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నకిన మోని పెద్ద యాదవ్




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** బీసీ కుల గణన చేపడతామని ఇటీవల కేంద్రం ప్రకటించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నకిన మోని పెద్దయాదవ్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని కల్వకుర్తి బీసీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో పెద్దయ్య యాదవ్ మాట్లాడుతూ ఇటీవల కేంద్రమంత్రి జన గననలో కులాల వారిగా కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల పెద్దయ్య యాదవ్ ఆనందం వ్యక్తం చేశారు, ఈ కులగనన చట్టసభల్లో రిజర్వేషన్లు కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వశాఖ ఏర్పాటు కోసం బీసీ సంఘాలు 70 సంవత్సరాల నుంచి అలుపెరుగని పోరాటం చేస్తున్నాయన్నారు, అందులో ఆర్, కృష్ణయ్య పోరాటం వేల కట్టలేనిదని కొనియాడారు. బీసీల హక్కుల కోసం సహకరించని పార్టీలకు భవిష్యత్తులో మనుగాడ లేదన్నారు. బీసీ ప్రధానమంత్రి ఆయామంలోనే బీసీ కులగణన, బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటుతోపాటు బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించలన్నారు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీసీల పక్షపాతిగా చరిత్రలో నిలిచిపోవాలని పెద్దయ్య యాదవ్ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కుల గణన అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ కు పంపి నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం 42% రిజర్వేషన్లు అమలైన తర్వాతనే ఉద్యోగాలు ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్, బీసీ యువ నాయకులు దేరంగుల శివ, అంజి మాస్టర్, నాయకులు అంజయ్య గౌడ్, మధు కాంత్, లక్ష్మయ్య గౌడ్, బాలస్వామి, నిరంజన్, వీరయ్య, కుంభం బాలస్వామి గౌడ్ తదితరులు ఉన్నారు.

# మే 5 నుండి ప్రతి జిల్లాలోనీ ఒక మండలంలో పైలట్ ప్రాజెక్టు కింద భూ భారతి రెవిన్యూ సదస్సులు నిర్వహించాలి

## - కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు






**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** మే, 5 నుంచి ప్రతి జిల్లా లో ఒక పైలెట్ మండలంగా తీసుకొని భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించి అన్ని సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శుక్రవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుతో కలిసి భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు , నీట్ పరీక్షల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో ప్రతిష్టాత్మంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టాన్ని రాష్ట్రంలోని 4 మండలాలను పైలెట్ ప్రాజెక్టు తీసుకొని ప్రజల భూ సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. అదే స్ఫూర్తితో మే 5 నుండి అన్ని జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ మండలంగా తీసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ భారతి చట్టం ప్రకారం భూ సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పై మాట్లాడుతూ గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీ ద్వారా సూచించిన జాబితాను ప్రత్యేక అధికారుల ద్వారా స్క్రూటినీ చేయించి అత్యంత పేద ప్రజలను మాత్రమే లబ్ధిదారునిగా గుర్తించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు రాళ్లతో బేస్ మెట్ కట్టుకున్న లేక పిల్లర్లు వేసి ప్లింత్ భీమ్ వేసుకున్న ఆమోదించాలని కానీ 600 చదరపు అడుగుల్లోపే నిర్మించాల్సి ఉంటుందన్నారు. నిర్మాణ పురోగతిని బట్టి డబ్బులు వెనువెంటనే మంజూరు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలు బాధ్యత రెవెన్యూ అధికారులపైనే ఉందని అందువల్ల చాలా జాగ్రత్తగా నిబంధనలకు అనుగుణంగా మాత్రమే పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. సమస్యకు పరిష్కారం ఒక్కో జిల్లాల్లో ఒక్కో విధముగా పరిష్కరించేందుకు వీలు లేదని, భూ భారతి చట్టంలో ఉన్న నిబంధన ప్రకారమే పరిష్కరించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వవపర్తి జిల్లాలో గోపాల్ పేట మండలాన్ని పైలెట్ మండలంగా గుర్తించడం జరిగిందన్నారు. మండలంలోని 9 గ్రామ పంచాయతీల్లో ఉన్న భూ సమస్యల పై ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించేందుకు రెండు బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్దేశించుకున్న గ్రామంలో కూర్చొని ప్రజల నుండి భూ సమస్యల దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ద్వారా నిర్ణిత నమూనాలో దరఖాస్తులు గ్రామంలో ముందుగానే పంచడం జరుగుతుందని వాటిని సరిగ్గా పూరించేందుకు ఇద్దరు ఉద్యోగులను సైతం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామానికి సంబంధించిన అన్ని భూ రికార్డులు, మ్యాప్ లు వెంట తీసుకువెళ్లాలని, అప్పటికప్పుడు పరిష్కరించదగినవి అక్కడే పరిష్కరించాలని తహాశీల్దార్లును ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పై మాట్లాడుతూ చాలా మండలాల్లో, మున్సిపాలిటీలలో ప్రత్యేక అధికారుల ద్వారా స్క్రూటినీ అనంతరం జాబితా తీసుకోవడం జరిగిందని తెలియజేశారు. జాబితాను ఇంచార్జీ మంత్రి ఆమోదంతో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి ఉత్తర్వు కాపీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ కులగణన నిర్ణయం ముమ్మాటికీ తెలంగాణ ప్రభుత్వ విజయం. ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా చేపట్టనున్న జనగణన లో భాగంగా కుల గణన కూడా జరపాలని కేంద్రం నిర్ణయించడం హర్షించదగ్గ విషయం అని కేంద్ర ప్రభుత్వం చేపట్టే కులగణన నిర్ణయం ముమ్మాటికి తెలంగాణ ప్రభుత్వ విజయం అని డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాహుల్ గాంధీ కేంద్రంపై కులగణనపై పోరాటం చేసినందుకు తెంగాణలో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఆలస్యంగానైనా చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి, కేంద్ర క్యాబినెట్ మంత్రులకు ధన్యవాదాలు . ఇది ఏడాదిన్నరలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయమని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర సందర్భంగా సామాజిక అసమానతలు తొలగించడానికి దేశవ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేశారు. దీంట్లో భాగంగా ముందుగా తెలంగాణ ప్రభుత్వం కుల గణనా చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు.

## తెలంగాణ ఆచరించిన కుల గణనన విధానం కేంద్ర ప్రభుత్వం అనుసరించడ పట్ల హర్షం వ్యక్తం చేసిన జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత



**గద్వాల మేజర్ న్యూస్ :** దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తాజా నిర్ణయం పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దార్శనికత నెరవేరబోతుందని అభిప్రాయపడ్డారు. రాహుల్ గాంధీ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేయగలిగారని పేర్కొన్నారు. దేశంలో కుల గణన ప్రక్రియను ప్రారంభించిన తొలి రాష్ట్రం తెలంగాణ అని,రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగానే రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని గుర్తు చేశారు. సాధారణ జన గణనతో పాటు కుల వారిగా గణాంకాలను సేకరించాలనే నిర్ణయం హర్షించదగిన విషయమని సరిత పేర్కొన్నారు.

## నిఖా వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల జిల్లా కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్ నందు కూచినేర్ల మన్సూర్ కుమారుని నిఖా వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట పిఏసిఎస్ చైర్మన్ సుభాన్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీ ఎంపీటీసీ ప్రసాద్ గౌడ్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాసులు, సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, నాగేంద్ర యాదవ్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని అభినందించిన కలెక్టర్



**చారకొండ: మేజర్ న్యూస్ :** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో చారకొండ జెడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి పగడాల సంతోష్ 510 మార్కులు అధించడంతో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ బాదవత్ సంతోష్ విద్యార్థి పగడాల సంతోష్ కి శాలువ కప్పి అభినందించారు.

## మంచి పోషకాహారంతోనే పిల్లల ఎదుగుదల అంగన్వాడి టీచర్ అలివేలు




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మంచి పోషకాహారంతోనే పిల్లల ఎదుగుదల ఉంటుందని అంగన్వాడి టీచర్ అలివేలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని సుభాష్ నగర్ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ అలివేలు మాట్లాడుతూ చిన్నారులకు తల్లిపాలతో పాటు పోషకాహార ఆహారాన్ని అందించాలని సూచించారు, గర్భిణీలు, బాలింతలు పోషకాలు కలిగిన పాలు, గ్రుడ్డు, ఆకుకూరలు, కూరగాయలు ఉండే విధంగా ఆహారాన్ని తీసుకోవాలన్నారు, పోషకాహారంతోనే పిల్లలకు సమృద్ధిగా పాలు అందుతాయని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లులు, చిన్నారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల జాబితా క్షేత్రస్థాయి పరిశీలన



**ఉప్పునుందల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండలంలో మామిళ్ళపల్లి గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారుల జాబితాలో ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారుడు ఇంటికి వెళ్లి ఆర్థిక పరిస్థితిని పరిశీలించడం జరిగిందని గ్రామ స్పెషల్ ఆఫీసర్ మండల వ్యవసాయ అధికారి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్క లబ్ధిదారుడు ప్రభుత్వ యొక్క నియమ నిబంధనకు లోబడి ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ పవన్ కుమార్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు చలమల గణేష్, గౌడ్ పానం సైదులు, జరుపటి సుదర్శన్, మాజీ ఉపసర్పంచ్ ముకురాల మోహన్ గౌడ్, శేఖర్ పాల్గొన్నారు

## టోల్ గేట్ కు కాచ్వార్ పేరును కొనసాగించాలి



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని టోల్ గేట్ కు కాచ్వార్ పేరు కొనసాగించాలని గ్రామస్తులు తహసిల్దార్ సతీష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... మా గ్రామానికి టోల్ గేట్ 200 మీటర్ల దూరంలో ఉన్నందున,మాగ్రామస్తుల దగ్గర భూములు తీసుకొని టోల్ గేట్ నిర్మించారు. అందుకు టోల్ గేట్ పై ఉన్న కాచ్వార్ అనే పేరుని కొనసాగించాలని గ్రామస్తులందరూ తహసిల్దార్ ను కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీశైలం, మధుసూదన్ రెడ్డి, బొంబాయి రాములు, మోహన్ గౌడ్, రాఘవరెడ్డి, రామచంద్రి , వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి ని కలిసిన కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ :** నారాయణపేట జిల్లాకు నూతన జిల్లా జడ్జ్ గా వచ్చిన గౌరవ బోయ శ్రీనివాసులు ను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కోర్టు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క అందజేశారు.

## హెల్మెట్ ధరించి విధిగా జాగ్రత్తలు పాటించాలి లేనియెడల చర్యలు తప్పవు స్థానిక ఎస్సై రామ్ లాల్ నాయక్






**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పర్దీపూర్ గ్రామ రహదారి లో వాహనాల తనిఖీ స్థానిక ఎస్సై రామ్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ద్విచక్ర ఇతర వాహనదారులు మోటార్ వాహనాల చట్టం ప్రకారం తప్పనిసరిగా సంబంధిత వాహనముల యొక్క డాక్యుమెంట్లు మరియు తమ యొక్క లైసెన్సులను మరియు హెల్మెట్ ను ధరించి విధిగా జాగ్రత్తలు పాటి స్తూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచన ఎట్టి పరిస్థితులలో సంబంధిత వాహనముల యొక్క డాక్యుమెంట్లు లేని ఎడల హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన చర్యలు తీసుకోబడునని ఎస్సై హెచ్చరించారు.

## చెరువులో పడి వివాహిత మృతి కేసు నమోదు - ఎస్సై బి నరేష్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** చెరువులో పడి మహిళ మృతిచెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని అనంత సాగర్ గ్రామానికి చెందిన కనుకు కృష్ణవేణి (35) అను మహిళ సంసార విషయంలో తన భర్త కృష్ణయ్యతో గొడవపడి తేదీ01/05/2025 నాడు రాత్రి 7:00 గంటల సమయంలో ఇంట్లో నుండి చెప్పకుండా వెళ్లిపోవడంతో ఆమె కోసం కుటుంబ సభ్యులు వెతకగా శుక్రవారం (02/05/2025 )నాడు అనంతసాగర్ గ్రామ శివారులో గల చేపల చెరువు తూము వద్ద మృతురాలి చెప్పులు ఉండడం చూసి చెరువు నీటిలో వెతకగా కృష్ణవేణి చనిపోయి ఉన్నదని ఎస్సై తెలిపారు. మనస్థాపంతో మృతురాలు మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతురాలు తల్లి కాశమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు.

## సైబర్ నేరాలపై అవగాహన ఎస్ఐ శంషోద్దీన్



**చారకొండ :మేజర్ న్యూస్ :** మండలంలోని మర్రిపల్లిలో సైబర్ నేరాలపై శుక్రవారం ఎస్ఐ శంషోద్దీన్ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శంషోద్దీన్ మాట్లాడుతూ గ్రామాలలో రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని , వాటిపై అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని అన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు అడిగితే చెప్పకూడదన్నారు. మొబైల్ యాప్ ద్వారా ఎలాంటి లోన్స్ తీసుకోకూడదన్నారు . కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేష్ నాయక్ హెడ్ కానిస్టేబుల్ తిరుమలరావు, పీసీలు బాలరాజు ,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపేట ఎంఈ ఓ గా ప్రభాకర్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల ఎంఈఓ గా డి ప్రభాకర్ రావు బాధితులు చేపట్టారు గతంలో ఉన్న ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ రిటైర్డ్ కావడంతో అతనికి ఎమ్మెల్సీ భవనంలో బాధ్యతలను అప్పగించారు డి ప్రభాకర్ రావు ప్రస్తుతం ఏదుల ఎంఈఓ గా పనిచేస్తున్నారు ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ గణేష్ కుమార్ బి చంద్రశేఖర్ శంకర్ గౌడ్ ఎమ్మార్సీలు తదితరులున్నారు.

